TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 18 ఆదివారం అక్టోబర్ 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 159 తెలుగువారి పత్రిక..... మీ కోసం

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ మంజీరా

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న

తెలంగాణ మంజీరా

మీకు సరైన వేదిక... అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.

98496 38320

అవసరమైతే ఆర్టీసీ భూములు అమ్మి అయినా చెల్లింపులు పూర్తి చేస్తా

పొన్నం ప్రభాకర్

రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల బకాయిలు త్వరలో చెల్లిస్తామని మంత్రి పొన్నం హామీ

అవసరమైతే ఆర్టీసీ భూములు అమ్మి అయినా చెల్లింపులు పూర్తి చేస్తామని వెల్లడి

సీసీఎస్ బకాయిల పరిష్కారానికి కూడా ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడి

మిగతా 2 లో

రిలయన్స్‌తో పోటీకి సై.. స్టార్‌లింక్ సిద్ధమంటూ మస్క్ ప్రకటన!

రిలయన్స్ ప్రకటనపై 'ఎంతో అభినందిస్తున్నా' అంటూ మస్క్ స్పందన

భారత్‌లో హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలకు సిద్ధమన్న స్టార్‌లింక్

దేశంలో ప్రత్యేక మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడి

ఐదేళ్లుగా భారత నియంత్రణ సంస్థలతో కలిసి పనిచేస్తున్న సంస్థ

స్టార్‌లింక్ సేవల ప్రారంభానికి మరికొన్ని ప్రభుత్వ అనుమతుల అవసరం

తెలంగాణ నీళ్లను తరలించే కుట్ర..

చంద్రబాబు ప్లాన్‌కు రేవంత్ సహకారం: హరీశ్‌రావు

- తెలంగాణలో కరవు పరిస్థితులకు ప్రభుత్వమే కారణమని ఆరోపణ
- దేవాదులలో 10 మోటార్లకు మూడు మాత్రమే నడుస్తున్నాయని విమర్శ
- గోదావరి జలాల తరలింపునకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఆరోపణ
- గోదావరి-కావేరి అనుసంధాన ప్రతిపాదనపై హరీశ్‌రావు అభ్యంతరం
- తెలంగాణ నీటి ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని విమర్శ

అనిరుధ్-కావ్య పెళ్లి రిసెప్షన్..

మోదీ, విజయ్‌లను ఆహ్వానించిన మారన్ దంపతులు

తెలంగాణలో భూసమగ్ర సర్వేపై మంత్రి పొంగులేటి సమీక్ష..

కీలక ఆదేశాలు జారీ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూసర్వేపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

అక్టోబర్-17 తెలంగాణ మంజీరా

ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు భూ రీసర్వేలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సర్వేకు ముందు భూ యజమానులకు నోటీసులు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములు, గ్రామకంతాల హద్దులపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూసర్వేపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు భూ రీసర్వేలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సర్వేకు ముందు భూ యజమానులకు నోటీసులు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములు, గ్రామకంతాల హద్దులపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ఎల్ నినో ఎఫెక్ట్ కరెంట్, నీళ్లు పొదుపుగా వాడాలి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- విద్యుత్, నీటిని పొదుపుగా వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి
- రాష్ట్రంలో 20,000 మెగావాట్లకు చేరిన విద్యుత్ డిమాండ్
- గతంలో చలిగా ఉండే అక్టోబర్‌లోనూ ఇప్పుడు ఎండల తీవ్రత
- వాతావరణ మార్పుల వల్లే ఈ పరిస్థితి నెలకొందన్న భట్టి

మిగతా 2 లో

ఢిల్లీ నిరసనల వెనుక పెద్ద స్కెచ్: బీజేపీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి

ఢిల్లీ ఓటర్ల జాబితా నిరసనలపై బీజేపీ ఎంపీ కొండా సంచలన వ్యాఖ్యలు

భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు ఎన్‌క్లేవ్‌ల సమస్యతో వివాదాన్ని ముడిపెట్టిన వైనం

ప్రధాని మోదీకి వ్యతిరేకంగా 'రెజీమ్ ఛేంజ్' కుట్ర జరుగుతోందని ఆరోపణ

రష్యాతో లింకున్న ఆంక్షలను ఎత్తివేసిన ట్రంప్..

భారత్‌కు భారీ ఊరట

విద్యార్థులు మళ్లీ ప్రశ్నించకుండా

కుట్ర జరుగుతోంది..

అక్టోబర్-17 తెలంగాణ మంజీరా

ఇంటర్‌నెట్ డెస్క్: ప్రజాస్వామ్యం కోసం గొంతెత్తిన విద్యార్థినులపై ఢిల్లీ పోలీసుల దౌర్జన్యం సిగ్గుచేటని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. అంతకుముందు విద్యార్థులతో ఆయన మాట్లాడారు. దానికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో రాహుల్ పోస్ట్ చేశారు. తమపై పోలీసులు లైంగిక దాడికి పాల్పడ్డారని, దుస్తులు లాగడం, ప్రైవేట్ భాగాలను తాకడం వంటివి చేశారని బాధిత విద్యార్థినులు తనకు చెప్పారని రాహుల్ తెలిపారు. వారితో పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ప్రజాస్వామ్యం కోసం గొంతెత్తిన విద్యార్థినులు, మహిళలపై ఢిల్లీ పోలీసుల దాడులు సిగ్గుచేటు. ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకు కుట్ర జరుగుతోంది. విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసి మరోసారి ప్రశ్నించకుండా చేయడమే లక్ష్యంగా పోలీసులు దాడులు చేస్త?న్నట్లు ఉంది. అధికారం కోల్పోయిన రోజు తమ ఇష్టారాజ్యానికి తెరపడుతుందని ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు తెలుసు. మోదీ, షా భయం పోలీసుల చర్యల్లో హింసగా ప్రతిబింబిస్తోంది. దేశ యువత, మహిళలపై పోలీసుల హింస ప్రజాస్వామ్యానికి ముప్పు' అని రాహుల్ పేర్కొన్నారు.

ఎల్ నినో ఎఫెక్ట్ కరెంట్, నీళ్లు పొదుపుగా వాడాలని... డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి

అక్టోబర్-17 తెలంగాణ మంజీరా

రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా మారిన నేపథ్యంలో, ప్రజలు విద్యుత్తు, నీటిని అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సహజ వనరులను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు.శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ అవార్డ్స్' ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ సుమారు 20,000 మెగావాట్లకు చేరుకుందని, పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావంతో విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని వివరించారు.గతంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో చలి తీవ్రత అధికంగా ఉండేదని, అయితే ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల పరిస్థితులు పూర్తిగా భిన్నంగా మారాయని ఆయన పేర్కొన్నారు. "ఒకప్పుడు చలి నుంచి రక్షణ పొందేందుకు ప్రయత్నించేవాళ్లం, కానీ నేడు ఎండల తీవ్రత నుంచి మనల్ని మనం కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది" అని వ్యాఖ్యానించారు. వాతావరణంలో సంభవిస్తున్న ఈ అనూహ్య మార్పులే విద్యుత్, నీటి కొరతకు దారితీస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ సహజ వనరుల విలువను గుర్తించి, వాటిని పొదుపుగా వినియోగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

రష్యాతో లింకున్న ఆంక్షలనుఎత్తివేసిన ట్రంప్..

మొదటిపేజీ తరువాయి

అక్టోబర్-17 తెలంగాణ మంజీరా

న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. రష్యాతో లింకున్న ఆంక్షలను ఎత్తివేస్తూ ఆయన ఎగ్జిక్యూటివ్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో భారత్, చైనా దేశాలకు భారీ ఊరట లభించింది. రష్యా వద్ద భారీ మొత్తంలో ఇంధనం కొనుగోలు చేసే దేశాలపై 100 శాతం టారిఫ్ విధిస్తానని ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గత నెలలో గ్రహం యాక్ట్‌ను కూడా అమెరికా కాంగ్రెస్‌లో పాస్ చేశారు. అయితే ఆ చట్టం అమలు చేయడానికి 30 రోజుల గడువు సమీపించడంతో.. ట్రంప్ అనూహ్యంగా ఆ చట్టాన్ని రద్దు చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. దేశ ప్రయోజనాలను ఉద్దేశించి ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు శుక్రవారం జారీ చేసిన ఆదేశాల్లో ట్రంప్ పేర్కొన్నారు.ఆదేశాలకు సంబంధించిన సర్టిఫికేట్‌ను అమెరికా కాంగ్రెస్‌కు సమర్పించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 16వ తేదీన గ్రహం యాక్ట్‌ను పాస్ చేశారు. రెండు రోజుల తర్వాత ఆ యాక్ట్‌ను చట్టంగా మారుస్తూ ట్రంప్ సంతకం చేశారు. అయితే ఆ చట్టం ప్రకారం రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేస్తున్న దేశాలపై వంద శాతం టారిఫ్ విధించాలనుకున్నారు. కానీ చట్టం అమలులోకి రావడానికి 30 రోజుల గడువు దగ్గరపడడంతో.. అనూహ్యంగా ట్రంప్ ఆ యాక్ట్‌ను రద్దు చేశారు.

అనిరుధ్-కావ్య పెళ్లి రిసెప్షన్.. మోదీ, విజయ్‌లను ఆహ్వానించిన మారన్ దంపతులు

అక్టోబర్-17 తెలంగాణ మంజీరా మొదటిపేజీ తరువాయి

అనిరుధ్, కావ్య రిసెప్షన్‌కు మోదీకి ఆహ్వానం

తమిళనాడు సీఎం విజయ్‌కు సైతం ఆహ్వాన పత్రిక

చెన్నైలో నవంబరు 21న రిసెప్షన్

నవంబరు 11న గ్రీస్‌లో పెళ్లంటూ ప్రచారం

వివాహ వివరాలను అధికారికంగా ప్రకటించని జంట

ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్, సన్ టీవీ గ్రూప్ అధినేత కళానిధి మారన్ కుమార్తె కావ్య మారన్ వివాహ వేడుకపై ఆసక్తి పెరుగుతోంది. ఈ జంట వివాహ రిసెప్షన్‌కు రావాలంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌లకు ఆహ్వానం అందింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.కావ్య, అనిరుధ్ వివాహ రిసెప్షన్‌కు రావాలని కోరుతూ కళానిధి మారన్ ప్రధాని మోదీకి ఆహ్వాన పత్రిక అందించారు. కాగా, ఈ కార్యక్రమంలో అనిరుధ్ తల్లిదండ్రులు కూడా పాల్గొన్నట్లు సన్ న్యూస్ వెల్లడించింది. అయితే ఈ భేటీకి సంబంధించిన ఫొటోల్లో అనిరుధ్ కనిపించలేదు.సీఎం విజయ్‌ను కలిసిన జంట

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను కూడా కళానిధి మారన్ కలిశారు. కావ్య, అనిరుధ్ రిసెప్షన్‌కు ఆహ్వానించారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలను సన్ న్యూస్ సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. ఇందులో అనిరుధ్ కూడా ఉండడంతో ఈ చిత్రాలు నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి.నవంబరు 21న రిసెప్షన్తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్టోబరు 16న ఈ వివాహ రిసెప్షన్ వివరాలను వెల్లడించారు. చెన్నైలో నవంబరు 21న వేడుక జరగనున్నట్లు తెలిపారు. కావ్య తల్లిదండ్రులు కళానిధి మారన్, కావేరి మారన్ హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందించారు.గ్రీస్‌లో పెళ్లి?అనిరుధ్, కావ్య నవంబరు 11న గ్రీస్‌లో వివాహం చేసుకోనున్నట్లు కొన్ని మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే ఈ పెళ్లి తేదీ, వేడుకల వివరాలను అనిరుధ్, కావ్య అధికారికంగా ప్రకటించలేదు.అనిరుధ్ ప్రముఖ సంగీత దర్శకుడిగా గుర్తింపు పొందారు. 'లియో', 'ఇండియన్ 2', 'కూలీ', జైలర్ వంటి హిట్ చిత్రాలకు సంగీతం అందించాడు. కావ్య మారన్ సన్ టీవీ నెట్‌వర్క్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తోంది. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతోనూ ఆమెకు అనుబంధం ఉంది.

అవసరమైతే ఆర్టీసీ భూములు అమ్మి అయినా చెల్లింపులు పూర్తి చేస్తా

అక్టోబర్-17 తెలంగాణ మంజీరా మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక భరోసా ఇచ్చారు. వారి పెండింగ్ బకాయిలను వీలైనంత త్వరగా చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ చెల్లింపుల కోసం అవసరమైతే విలువైన ఆర్టీసీ భూములను విక్రయించేందుకైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ఇటీవల జరిగిన ఆర్టీసీ కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల్లో గెలుపొందిన యునైటెడ్ ఫ్రంట్ నేతలతో పొన్నం ప్రభాకర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విజేతలను అభినందించిన ఆయన... రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న బకాయిల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ (సీసీఎస్) బకాయిలతో పాటు, ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇతర పెండింగ్ సమస్యలను కూడా పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పొన్నం ప్రభాకర్ వివరించారు. దీర్ఘకాలంగా పేరుకుపోయిన రిటైర్మెంట్ ప్రయోజనాలను చెల్లించడానికి భూముల అమ్మకం వంటి ప్రత్యామ్నాయ మార్గాలను కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని ఆయన సూచనప్రాయంగా తెలిపారు. సుమారు 17,000 మంది రిటైర్డ్ ఉద్యోగులకు రూ.980 కోట్ల వరకు బకాయిలు ఉన్నట్లు గతంలో సంఘాలు వెల్లడించిన నేపథ్యంలో మంత్రి ప్రకటనకు ప్రాధాన్యత ఏర్పడింది. దీర్ఘకాలంగా పేరుకుపోయిన రిటైర్మెంట్ ప్రయోజనాలను చెల్లించడానికి భూముల అమ్మకం వంటి ప్రత్యామ్నాయ మార్గాలను కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని ఆయన సూచనప్రాయంగా తెలిపారు. సుమారు 17,000 మంది రిటైర్డ్ ఉద్యోగులకు రూ.980 కోట్ల వరకు బకాయిలు ఉన్నట్లు గతంలో సంఘాలు వెల్లడించిన నేపథ్యంలో మంత్రి ప్రకటనకు ప్రాధాన్యత ఏర్పడింది.

రిలయన్స్‌తో పోటీకి సై.. స్టార్‌లింక్ సిద్ధమంటూ మస్క్ ప్రకటన!

మొదటిపేజీ తరువాయి

అక్టోబర్-17 తెలంగాణ మంజీరా

భారత్‌లో స్టార్‌లింక్ సేవలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆ సంస్థ ప్రకటించింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ పోటీపై చేసిన ప్రకటనకు స్పందిస్తూ ఈ విషయాన్ని వెల్లడించింది. దీనిపై ఎలాన్ మస్క్ 'ఎంతో అభినందిస్తున్నా' అంటూ 'ఎక్స్'లో స్పందించారు. భారత మార్కెట్‌లో స్టార్‌లింక్ ప్రవేశంపై మస్క్, రిలయన్స్ మధ్య ఇటీవల మాటల యుద్ధం నడిచిన నేపథ్యంలో తాజా పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది.స్టార్‌లింక్ భారత్‌లో ఐదేళ్లకు పైగా ప్రభుత్వ నియంత్రణ సంస్థలు, పరిశ్రమలు, టెలికాం ఆపరేటర్లతో కలిసి పనిచేస్తోందని తెలిపింది. భారత వినియోగదారులకు సురక్షితంగా సేవలు అందించేందుకు దేశంలోనే ప్రత్యేక వ్యవస్థలు, గేట్‌వేలు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. వీటికి అవసరమైన ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని పేర్కొంది. భారత్‌కు హైస్పీడ్ ఇంటర్నెట్ అందించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేసింది.శాటిలైట్ కమ్యూనికేషన్ల రంగంలో స్టార్‌లింక్ సహా అన్ని సంస్థల పోటీని స్వాగతిస్తున్నట్లు రిలయన్స్ శుక్రవారం ప్రకటించింది. భారతీయ సంస్థలైనా, విదేశీ కంపెనీలైనా దేశ చట్టాలు, విధానాలను పాటించాల్సిందేనని స్పష్టం చేసింది. జియో శాటిలైట్ సేవలు కూడా అనుమతుల కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపింది.ఈ పరిణామాలకు ముందు మస్క్.. రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీపై విమర్శలు చేసిన విషయం తెలిసిందే. భారత్‌లో గుత్తాధిపత్యాన్ని కొనసాగించాలని చూస్తున్నారంటూ ఎక్స్‌లో వ్యాఖ్యానించారు. అంబానీని 'భారత్‌కు అసలైన అధిపతి' అంటూ వ్యంగ్యంగా సంబోధించారు. స్టార్‌లింక్‌ను భారత మార్కెట్‌లో పోటీ పడనిస్తారా? అని ప్రశ్నించారు.భారత్‌లో శాటిలైట్ కమ్యూనికేషన్ సేవలు అందించేందుకు స్టార్‌లింక్ లైసెన్స్ పొందినప్పటికీ, వాణిజ్యపరంగా సేవలు ప్రారంభించేందుకు భద్రతాపరమైన అనుమతులు సహా మరికొన్ని ప్రభుత్వ ఆమోదాలు రావాల్సి ఉంది.

కడెం మండలంలో నివివిధ గ్రామాల్లో బాధిత కుటుంబాలు పరామర్శించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి 17 అక్టోబర్ (తెలంగాణ మంజీరా)

ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ శనివారం కడెం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి, బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగాపాండవాపూర్ గ్రామానికి చెందిన ఇటీవల దుబాయ్‌లో మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికితనప్రగాఢసానుభూతిని తెలియజేశారు.అనంతరం పెద్ద బెల్లల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ గారిని పరామర్శించారు. కడెం మండల మైనారిటీ డిపార్ట్‌మెంట్ అధ్యక్షులు సలీం గారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే కొత్త మద్దిపడగ గ్రామంలో మాజీ సర్పంచ్ రాజమణి ని, వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ భరోసా కల్పించారు.ఈకార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ భూషణ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు గంగన్న, ఆర్టిఏ సభ్యులు మల్లేష్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఢిల్లీ నిరసనల వెనుక పెద్ద స్కెచ్: బీజేపీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

అక్టోబర్-17 తెలంగాణ మంజీరా

ఢిల్లీలో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల వెనుక భారీ కుట్ర దాగి ఉందని తెలంగాణ బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఒకప్పుడు భారత్-బంగ్లాదేశ్ మధ్య దశాబ్దాలుగా నలిగిన సరిహద్దు ఎన్‌క్లేవ్‌ల సమస్యకు, ప్రస్తుత ఆందోళనలకు సంబంధం ఉందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీని గద్దె దించాలనే ఏకైక లక్ష్యంతో విపక్షాలు, కొన్ని విదేశీ శక్తులు కలిసి పనిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు.ఈ అంశంపై ఆయన విడుదల చేసిన ఒక వీడియో ప్రస్తుతం విస్తృతంగా ప్రచారంలో ఉంది. 2015కు ముందు భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు ప్రపంచంలోనే అత్యంత విచిత్రంగా ఉండేదని విశ్వేశ్వర్ రెడ్డి వివరించారు. "బంగ్లాదేశ్‌లో భారత్‌కు చెందిన 111 ఎన్‌క్లేవ్‌లు (చిన్న భూభాగాలు), భారత్‌లో బంగ్లాదేశ్‌కు చెందిన 51 ఎన్‌క్లేవ్‌లు ఉండేవి. ఈ ప్రాంతాల్లోని ప్రజలకు సరైన గుర్తింపు, పౌరసత్వం, ప్రభుత్వ సేవలు అందేవి కావు" అని ఆయన గుర్తుచేశారు. ప్రధాని మోదీ ప్రభుత్వం 2015లో చారిత్రక భూ సరిహద్దు ఒప్పందం ద్వారా ఈ సమస్యను పరిష్కరించిందని తెలిపారు.అలాంటి అసంబద్ధమైన సరిహద్దుల వల్ల అక్రమ వలసలు పెరిగిపోయాయని, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కొన్ని పార్టీలు దీనిని ప్రోత్సహించాయని ఆయన ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, అసోంలో కాంగ్రెస్ పార్టీలు ఈ వలసలను ప్రోత్సహించాయని, దాని ప్రభావం హైదరాబాద్, ఢిల్లీ, బీహార్, ఒడిశా వరకు పాకిందని అన్నారు. ఇప్పుడు ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేస్తుంటే, అదే శక్తులు వ్యతిరేకిస్తున్నాయని విమర్శించారు."విపక్షాలకు నీట్, యూపీఐ, ఎన్నికల సంఘం వంటి అంశాలపై ఉమ్మడి అభిప్రాయం లేదు. వారి ఏకైక ఉమ్మడి లక్ష్యం ప్రధాని మోదీని ఓడించడం, అధికార మార్పు తీసుకురావడం" అని విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఒక నేతకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక్కసారిగా లక్షలాది ఫాలోవర్లు పెరగడం నూటికి నూరు శాతం నకిలీ అని, డబ్బుతో సృష్టించినవేనని ఆయన ఆరోపించారు. దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేందుకు కరెన్సీ, చమురు వాణిజ్యం, ఐటీ, ఫార్మా రంగాలపై కూడా ఒత్తిడి తెస్తున్నారని, ప్రధాని మోదీ బలమైన నాయకత్వం వల్లే దేశం నిలదొక్కుకోగలుగుతోందని ఆయన అన్నారు.

నేడు రేవల్లి గ్రామంలో ఎమ్మెల్యే పర్యటన

నూతన మహిళా సంఘం భవనం ప్రారంభోత్సవం-వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం-రేవల్లి గ్రామ సర్పంచ్ రొడ్డ బంగారు

నాగర్ కర్నూల్, తెలంగాణ మంజీరా

ఊర్కొండ మండల పరిధిలోని రేవెల్లి గ్రామంలో జడ్చర్ల శాసన సభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి రేవల్లి గ్రామంలో పర్యటిస్తారని గ్రామ రొడ్డ బంగారు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు రేవల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సంఘ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.5,30 ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారి స్వంత నిధులతో రేవల్లి గ్రామంలో నిర్మించిన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.కావున మండల పరిధిలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్ లకు మరియు ఉప సర్పంచ్ లకు,వార్డు మెంబర్లకు,కార్యకర్తలకు,యువజన కాంగ్రెస్ మిత్రులకుఅధిక సంఖ్యలో పాల్గొనాలని గ్రామ సర్పంచ్ రొడ్డ బంగారు ఒక ప్రకటనలో తెలిపారు.

దుర్గామాత అవతారంలో చిన్నారి ధ్రువీక

బృందావన్ కాలనీలో భక్తులను ఆకట్టుకున్న అమ్మవారి అలంకరణ

ఇబ్రహీంపట్నం,17 అక్టోబర్ తెలంగాణ మంజీరా

రంగారెడ్డి జిల్లా, దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు బృందావన్ కాలనీలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీకి చెందిన చిన్నారి వరికుప్పల ధ్రువీకను దుర్గామాత అవతారంలో అందంగా అలంకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అమ్మవారి రూపంలో ముస్తాబైన చిన్నారిని చూసి భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. చిన్నారిలో దుర్గామాత రూపాన్ని దర్శించుకుంటూ భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.నవరాత్రి వేడుకల్లో చిన్నారిని అమ్మవారి అవతారంలో అలంకరించడం కాలనీలో పండుగ శోభను మరింత పెంచింది. భక్తి, ఆధ్యాత్మికత, సంప్రదాయాల

గుట్టలపల్లి గ్రామంలో కంపచెట్ల తొలగింపు ఇట్టి పరిసరాలు శుభ్రంగా ఉంచుకుందాం

గ్రామ సర్పంచ్ కోలన్ ప్రశాంత్ రెడ్డీ

నాగర్ కర్నూల్ , తెలంగాణ మంజీరా

నాగర్ కర్నూల్ జిల్లాలోని గుట్టల పల్లి గ్రామములో గ్రామ సర్పంచ్ కోలన్ ప్రశాంత్ రెడ్డీ ఆధ్వర్యంలో గ్రామంలో ఎక్కడ కూడా రహదారుల వెంట చెత్త చెదారం లేకుండా తొలగించడం జరిగింది. దసరా పండుగ పురస్కరించుకొని గ్రామ పరిశుభ్రంగా ఉంచుకుందాం. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుందాం . అంటూ గ్రామంలో వాడవాడలా తిరుగుతూ జెసిపి తో కంప చెట్లను తొలగించారు. గ్రామ ప్రజలందరూ గ్రామం మన అందరిదీ మనం అందరం బాగుంటేనే గ్రామం బాగుంటుంది. ప్రతి ఒక్కరం పాటించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందామని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ పంచాయతీ సెక్రటరీ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గ అమ్మవారి రథోత్సవాన్ని ప్రారంభించిన

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం

తెలంగాణ మంజీరాచిట్యాల మండలం అక్టోబర్ 17

ఉమ్మడి నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా,శ్రీ కనకదుర్గ ఆలయం, అమ్మవారి రథోత్సవాన్ని ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఘనంగా ప్రారంభించారు.ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే , కొబ్బరికాయ కొట్టి రథాన్ని లాగి రథోత్సవానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కనకదుర్గ అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కనకదుర్గ ఆలయ చైర్మన్,మారగోని ఆంజనేయులు చిట్యాల మున్సిపల్ చైర్మన్,పందిరి గీత రమేష్ వైస్ చైర్మన్, గుండబోయిన సైదులు లక్ష్మి,కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోకల దేవదాసు చిట్యాల టౌన్ అధ్యక్షులు ఎద్దులపూరి కృష్ణ,నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్యదర్శి మృతి

తెలంగాణ మంజీరా నల్గొండ అక్టోబర్ 17

చండూరు మండలం పుల్లెంల గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీపతి అంజయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.శనివారం విధులు ముగించుకుని నల్గొండకు వస్తున్న అంజయ్య, ఎస్ఎల్‌బీసీ సమీపంలోని నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల వద్ద రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వెంటనే ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ అంజయ్య పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.అనంతరం ప్రమాదానికి గల కారణాలను జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ చక్రవర్తిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంజయ్య కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ చక్రవర్తి, చండూరు ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

రాష్ట్ర ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

తెలంగాణ మంజీరాహైదరాబాద్ అక్టోబర్ 17



తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి, సంస్కృతి వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.పూలను దైవంగా భావించి పూజించే విశిష్టమైన సంస్కృతి తెలంగాణ సొంతమని మంత్రి పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల అస్తిత్వానికి, జీవనశైలికి నిలువుటద్దమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పండుగలు ఉన్నప్పటికీ, రంగురంగుల పూలను పేర్చి గౌరమ్మను కొలిచే బతుకమ్మ వేడుక తెలంగాణ నేల గొప్పతనాన్ని, ప్రత్యేకతను ప్రపంచానికి చాటిచెబుతోందని తెలిపారు.బతుకమ్మ పండుగ ద్వారా ప్రకృతితో మమేకమై జీవించే సంప్రదాయాన్ని మన పూర్వీకులు అందించారని పేర్కొన్నారు. పూలను బతుకమ్మ రూపంలో పూజించడం ప్రకృతిపై మనకున్న ప్రేమకు, గౌరవానికి ప్రతీక అని వివరించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంత్రి అన్నారు.రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, సద్దుల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు.

టీపీసీసీ అధ్యక్షుడిని మర్యాద పూర్వకంగా కలిసిన నీలం మధు

గ్రాడ్యుయేట్ ఎన్నికలపై పలు కీలక సూచనలు

పటాన్ చెరు, తెలంగాణ మంజీరా న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ శనివారం నార్సింగిలోని ఆయన నివాసంలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల ఎన్నికలలో ఓటర్ నమోదు ప్రక్రియ తదితర అంశాలపై కీలక సూచనలు చేసి కష్టపడి పనిచేయాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా నీలం మధు టీపీసీసీకి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

మహాలక్ష్మి దేవి గా అమ్మవారు భక్తులు దర్శనం

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

మండల పరిధిలోని ఇస్మాయిల్‌ఖాన్‌పేటలోని సప్తప్రాకారాయుత శ్రీ దుర్గాభవానీమాత ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రులు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఏడవ రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవిగా అవతారంలో సుందరీగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలు ఘోషిస్తూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రార్థనలు చేశారు. ఈ ఆలయం సప్త ప్రాకారాలతో ప్రసిద్ధి చెందింది. ఇక్కడి దుర్గాభవానీమాత విగ్రహం సుమారు 15 అడుగుల ఎత్తు ఉండి ప్రపంచంలోని అతిపెద్ద దుర్గామాత విగ్రహాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఆలయం శృంగేరి జగద్గురు మహాసంస్థానం ఆధీనంలో ఉంది. ప్రతి సంవత్సరం శరన్నవరాత్రులు, వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతాయి. భక్తులకు అన్నప్రసాదం వంటి ఏర్పాట్లు కూడా చేస్తారు.నవరాత్రుల్లో ప్రతి రోజు అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమిస్తారు. ఆరవ రోజు మహాలక్ష్మి దేవి అవతారంలో అలంకరణతో ఉత్సవాలు ప్రారంభం కావడం ఆధ్యాత్మికంగా ప్రత్యేకమని భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు

-మహిళల ఆట పాట -అంగరంగవైభవంగా బతుకమ్మ సంబరాలు

సంగారెడ్డి/ కంది, తెలంగాణ మంజీరా న్యూస్ :

మండల కేంద్రమైన కంది గ్రామ శనివారం పురస్కరించుకొని సర్పంచ్ జుబేదార్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను కొనియాడారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ ఆడ పడుచులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని, మహిళలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు తరతరాలకు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు భరోసా

ఎండిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మాద్రి పృథ్వీరాజ్

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



పటాన్ చెరు, తెలంగాణ మంజీరా న్యూస్ :

పేదింటి ఆడ బిడ్డలకు ఒక వరం, ఇంటి పెద్దన్న మాజీ సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ అమలు చేశారని గుర్తు చేశారు. శనివారం రూ.1,60,18,500 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. పేదింటి ఆడబిడ్డల వివాహాలు తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకూడదనే లక్ష్యంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక అండగా నిలుస్తున్నాయని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, డివిజన్లకు చెందిన 160 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.1,60,18,500లు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని పేర్కొంటూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పృథ్వీరాజ్ సూచించారు.

భావితరాలకు సంస్కృతి, సంప్రదాయం అందించాలి

-మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

- పూలను పూజించే సాంస్కృతి సంప్రదాయం-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, అక్టోబర్ 17, వార్త దీపిక న్యూస్ :

భావితరాలకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేయడంలో పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకోవాలని ఆయన కోరారు. కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పట్టణాభివృద్ధి సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగ పూలకు ప్రత్యేక స్థానం కల్పిస్తుందని, ప్రకృతిని ఆరాధిస్తూ సంప్రదాయాలను కాపాడుకునే గొప్ప పండుగగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి పండుగలను సామూహికంగా జరుపుకోవడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు అందుతాయని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు, మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి సంప్రదాయబద్ధంగా ఆడిపాడారు. పూలతో అలంకరించిన బతుకమ్మలతో ప్రాంగణమంతా పండుగ శోభ సంతరించుకుంది. సంప్రదాయబద్ధంగా పండుగను సామూహికంగా జరుపుకోవడంతో కలెక్టరేట్‌లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో కలెక్టరేట్‌లోని వివిధ శాఖల మహిళా అధికారులు ,ఉద్యోగులతో పాటు కలెక్టరేట్ సమీప కాలనీలకు చెందిన మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ మంజీరా

18 ఆదివారం అక్టోబర్ 2026

వెంటనే డిలీట్ చేయండి.. లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవు: నటి నేహా శర్మ

ఏఐ మార్ఫింగ్ ఫొటోలపై నేహా శర్మ సీరియస్

ఇది తన ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్య అని ఆవేదన

అనధికార వీడియోలు, ఇమేజ్‌లను వెంటనే తొలగించాలని డిమాండ్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించి తన ఫొటోలు, వీడియోలను అనధికారికంగా వాడుతున్న వారిపై బాలీవుడ్ హీరోయిన్ నేహా శర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన అనుమతి లేకుండా సృష్టించిన ఏఐ కంటెంట్ తన ప్రతిష్ఠకు భంగం కలిగిస్తోందని, ఇలాంటివి పునరావృతమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఒక ప్రకటన విడుదల చేశారు. "నా ఫొటో లేదా పోలికలతో ఏఐ వీడియోలు, ఇమేజ్‌లు సృష్టిస్తున్న వారు వెంటనే ఆపాలి. ఇప్పటికే పోస్ట్ చేసిన కంటెంట్‌ను తక్షణమే తొలగించండి. నా గుర్తింపును ఉపయోగించి కొత్తగా ఎలాంటి ఏఐ కంటెంట్‌ను తయారుచేయవద్దు, ఎడిట్ చేయవద్దు, సర్క్యులేట్ చేయవద్దు" అని ఆమె స్పష్టం చేశారు."ఈ విధంగా నా ముఖాన్ని ఉపయోగించి నన్ను తప్పుగా చిత్రీకరించడం లేదా నా ప్రతిష్ఠ దెబ్బతీయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. నా ముఖాన్ని లేదా పోలికలను అనధికారికంగా ఉపయోగించడానికి నేను అంగీకరించను. ఈ పోస్ట్‌ను అధికారిక హెచ్చరికగా పరిగణించండి. ఇలాంటి కంటెంట్‌ను సృష్టించిన, పోస్ట్ చేసిన, సర్క్యులేట్ చేసిన ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాను. ఫేక్ అకౌంట్లు లేదా ఏఐ టెక్నాలజీ వెనుక దాక్కుంటే శిక్ష నుంచి తప్పించుకోలేరు" అని నేహా తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో సెలబ్రిటీలను లక్ష్యంగా చేసుకుని డీప్‌ఫేక్, మార్ఫింగ్ కంటెంట్ పెరుగుతున్న నేపథ్యంలో నేహా శర్మ హెచ్చరిక ప్రాధాన్యత సంతరించుకుంది.

'విజయ్ నటనకు నేను ఫ్యాన్.. ఎప్పటికీ అలాగే ఉంటాను'.. 'రణబాలి'పై రష్మిక ఎమోషనల్ పోస్ట్

'రణబాలి' చిత్రానికి వస్తున్న అద్భుత స్పందనపై సంతోషం వ్యక్తం చేసిన రష్మిక

జయమ్మ పాత్ర ఒక నిజమైన మహిళ ఎలా ఉండాలో నేర్పిందని వెల్లడి

దర్శకుడు రాహుల్ సంకృత్యాన్‌ను గొప్ప కథకుడిగా అభివర్ణించిన నటి

ఐక్యత, నమ్మకాలే 'రణబాలి' సినిమా కథాంశమని స్పష్టం చేసిన హీరోయిన్

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటించిన పీరియాడిక్ డ్రామా 'రణబాలి' ఇటీవల విడుదలై ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుంటోంది. ఈ నేపథ్యంలో నటి రష్మిక మందన్న ఈ చిత్రం విజయం పట్ల, తన భర్త విజయ్ నటన పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో ఒక సుదీర్ఘమైన, ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. విజయ్ నటనకు తాను ఎప్పటినుంచో అభిమానినని, భవిష్యత్తులోనూ అభిమానిగానే కొనసాగుతానని ఆమె తన మనసులోని మాటను పంచుకున్నారు.ఈ చిత్రంలో తాను పోషించిన 'జయమ్మ' పాత్ర గురించి రష్మిక ప్రత్యేకంగా ప్రస్తావించారు. "జయమ్మ.. ఆమె ప్రేమ ఎంతో స్వచ్ఛమైనది. ఒక నిజమైన మహిళ ఎలా ఉండాలో, తన వాళ్ల కోసం ఎలా నిలబడాలో, వారిని ఎలా కాపాడుకోవాలో ఆ పాత్ర నాకు నేర్పింది" అని రష్మిక పేర్కొన్నారు. 'రణబాలి' సినిమాకు, జయమ్మ పాత్రకు ప్రేక్షకుల నుంచి వస్తున్న ప్రేమాభిమానాలకు తాను సంతోషంతో

తొలి వెబ్ సిరీస్ రిలీజైన మరుసటి రోజే దర్శకుడు కన్నుమూత

మలయాళ యువ దర్శకుడు బెల్రాజ్ కలరిక్కల్ (27) కన్నుమూత-కొచ్చిలోని హోటల్ గదిలో గుండెపోటుతో మరణించినట్లు ప్రాథమిక సమాచారం-నిన్ననే ఆయన తొలి వెబ్ సిరీస్ 'కప్పి స్క్వాడ్' విడుదల- గత నెలలోనే వివాహం చేసుకున్న బెల్రాజ్

మలయాళ చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. యువ దర్శకుడు బెల్రాజ్ కలరిక్కల్ (27) శనివారం ఆకస్మికంగా కన్నుమూశారు. కొచ్చిలోని ఒక హోటల్ గదిలో ఆయన విగతజీవిగా కనిపించడం కలకలం రేపింది. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఆయన గుండెపోటుతో మృతి చెందారు.బెల్రాజ్ దర్శకత్వం వహించిన తొలి వెబ్ సిరీస్ 'కప్పి స్క్వాడ్' శుక్రవారమే జియో హాట్‌స్టార్‌లో విడుదలైంది. కాగా, ఆరేళ్ల ప్రేమాయణం అనంతరం గత సెప్టెంబర్‌లోనే ఆయన వివాహం చేసుకున్నారు. అటు వృత్తిగతంగా, ఇటు వ్యక్తిగత జీవితంలో స్థిరపడుతున్న తరుణంలో బెల్రాజ్ అకాల మరణం చెందడం చిత్ర పరిశ్రమను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.గతంలో 'నిజల్', 'మధురం', 'డాకిని' వంటి చిత్రాలకు బెల్రాజ్ సహాయ దర్శకుడిగా పనిచేశారు. 'కప్పి స్క్వాడ్' వెబ్ సిరీస్‌తో ఆయన పూర్తిస్థాయి దర్శకుడిగా పరిచయమయ్యారు. రినోష్ జార్జ్, అనఘ అజిత్, దియా దీపన్, జోయెల్ జోసెఫ్ ప్రధాన పాత్రల్లో పోషించిన ఈ సిరీస్, నలుగురు యువకుల స్టార్టప్ కలల నేపథ్యంలో సాగుతుంది. శ్రీకాంత్ మోహన్ రూపొందించిన ఈ సిరీస్‌ను ప్రముఖ నిర్మాత రాహుల్ రిజి నాయర్ నిర్మించారు. గతంలో రాహుల్ వద్ద 'డాకిని', 'కీడమ్', 'ఖో ఖో' వంటి చిత్రాలకు బెల్రాజ్ సహాయకుడిగా విధులు నిర్వహించారు.

పూరి జగన్నాథ్, విజయ్ సేతుపతి 'స్లమ్‌డాగ్' షూటింగ్ పూర్తి

అధికారికంగా ప్రకటించిన చిత్ర యూనిట్

త్వరలోనే విడుదల తేదీ వెల్లడిస్తామని ప్రకటన

తెలుగుతో పాటు

5 భాషల్లో పాన్-ఇండియా రిలీజ్

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో వస్తున్న పాన్-ఇండియా చిత్రం 'స్లమ్‌డాగ్ -- 33 టెంపుల్ రోడ్'. ఈ సినిమా షూటింగ్ మొత్తం పూర్తయినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియా ద్వారా వివరాలు వెల్లడించింది.పూరి కనెక్ట్స్, జేబీ మోషన్ పిక్చర్స్ బ్యానర్లపై పూరి జగన్నాథ్, చార్మి కౌర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమా చిత్రీకరణ మొత్తం పూర్తయిందని, ప్రేక్షకులను థియేటర్లలో ఒక ఎమోషనల్ రోలర్‌కోస్టర్ రైడ్‌కు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటిస్తామని స్పష్టం చేశారు.నిజ జీవిత ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో విజయ్ సేతుపతి ఒక విభిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో సీనియర్ నటి టబు, జరీనా వహాబ్, సంయుక్త మీనన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'యానిమల్' ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమాను గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పూరి, విజయ్ సేతుపతి కలయికలో వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

మా యంగ్ లుక్ రహస్యం అదే

సైఫ్, కరీనా ఆసక్తికర వ్యాఖ్యలు

కమెడియన్ కపిల్ శర్మను ప్రశంసించిన కరీనా కపూర్

నువ్వో అబ్సొల్యూట్ స్టార్ అంటూ ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్

తనకు సైఫ్ మూడుసార్లు ప్రపోజ్ చేశాడన్న బెబో

తమ యంగ్ లుక్ సీక్రెట్ దేశీ నెయ్యి అని వెల్లడి

ప్రముఖ కమెడియన్, నటుడు కపిల్ శర్మపై బాలీవుడ్ నటి కరీనా కపూర్ ప్రశంసల వర్షం కురిపించారు. కపిల్ ఒక 'అబ్సొల్యూట్ స్టార్' అని ఆమె అభివర్ణించారు. శనివారం సోషల్ మీడియాలో వీరిద్దరి మధ్య ఈ సరదా సంభాషణ చోటుచేసుకుంది.ఇటీవల 'ది గ్రేట్ ఇండియన్ కపిల్ శర్మ షో'లో కరీనా కపూర్ తన భర్త సైఫ్ అలీ ఖాన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ ఎపిసోడ్ షూటింగ్ తర్వాత కపిల్ శర్మ.. కరీనా, సైఫ్ మరియు ఇతర సిబ్బందితో కలిసి దిగిన ఒక సెల్ఫీని తన ఇన్ స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేశారు. "కరీనా, సైఫ్ మీతో ఇంత సరదాగా ఉంటుందని ఎప్పుడూ అనుకోలేదు. ఈ అద్భుతమైన, సరదా ఎపిసోడ్ కు ధన్యవాదాలు. మీ ఇద్దరికీ నా ప్రేమ" అని ఆయన రాసుకొచ్చారు.కపిల్ పోస్టును కరీనా తన ఖాతాలో రీషేర్ చేస్తూ.. "కపిల్, నువ్వొక అబ్సొల్యూట్ స్టార్. మేము కూడా నిన్ను చాలా ఇష్టపడతాం" అని బదులిచ్చారు.ఈ షోలో సైఫ్, కరీనా తమ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర రహస్యాలను పంచుకున్నారు. సైఫ్ తనకు ఒకటి కాదు, రెండు కాదు, ఏకంగా మూడు సార్లు ప్రపోజ్ చేశారని కరీనా తెలిపారు. "ఆయన నాకు ముంబైలో ప్రపోజ్ చేశారు, గ్రీస్ లో ప్రపోజ్ చేశారు, పారిస్ లోనూ ప్రపోజ్ చేశారు. పారిస్ లో చెప్పినప్పుడు చివరకు నేను 'యస్' చెప్పాను" అని ఆమె వివరించారు. దీనిపై సైఫ్ తనదైన శైలిలో చమత్కరిస్తూ.. "నువ్వు ముంబైలోనే యస్ చెప్పి ఉంటే, నాకు చాలా డబ్బు ఆదా అయ్యేది" అనడంతో నవ్వులు పూశాయి.పెళ్లయి 14 ఏళ్లు గడిచినా ఇప్పటికీ యవ్వనంగా, తాజాగా కనిపించడానికి గల రహస్యం ఏమిటని అడగ్గా.. దానికి కారణం దేశీ నెయ్యి అని సైఫ్ చెప్పారు. తమ ఇంట్లో నెయ్యి తప్పనిసరిగా ఉంటుందని, తమ పిల్లలు తైమూర్, జెహ్ కూడా రోజూ నెయ్యి తింటారని కరీనా తెలిపారు. దీనికి సైఫ్ ఇంకొంత జోడిస్తూ, "ఆమె నెయ్యి తినడమే కాదు, రాత్రిపూట పాదాలకు కూడా రాసుకుంటుంది" అని చెప్పగా, అది నిజమేనని, అలా చేయడం వల్ల చాలా మేలు జరుగుతుందని కరీనా అంగీకరించారు.

అనిరుధ్-కావ్య పెళ్లి రిసెప్షన్.. మోదీ, విజయ్‌లను ఆహ్వానించిన మారన్ దంపతులు

- అనిరుధ్, కావ్య రిసెప్షన్‌కు మోదీకి ఆహ్వానం
తమిళనాడు సీఎం విజయ్‌కు
సైతం ఆహ్వాన పత్రిక
- చెన్నైలో నవంబరు 21న రిసెప్షన్
నవంబరు 11న గ్రీస్‌లో పెళ్లంటూ ప్రచారం
- వివాహ వివరాలను
అధికారికంగా ప్రకటించని జంట

ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్, సన్ టీవీ గ్రూప్ అధినేత కళానిధి మారన్ కుమార్తె కావ్య మారన్ వివాహ వేడుకపై ఆసక్తి పెరుగుతోంది. ఈ జంట వివాహ రిసెప్షన్‌కు రావాలంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌లకు ఆహ్వానం అందింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.కావ్య, అనిరుధ్ వివాహ రిసెప్షన్‌కు రావాలని కోరుతూ కళానిధి మారన్ ప్రధాని మోదీకి ఆహ్వాన పత్రిక అందించారు. కాగా, ఈ కార్యక్రమంలో అనిరుధ్ తల్లిదండ్రులు కూడా పాల్గొన్నట్లు సన్ న్యూస్ వెల్లడించింది. అయితే ఈ భేటీకి సంబంధించిన ఫొటోల్లో అనిరుధ్ కనిపించలేదు.

సీఎం విజయ్‌ను కలిసిన జంట

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను కూడా కళానిధి మారన్ కలిశారు. కావ్య, అనిరుధ్ రిసెప్షన్‌కు ఆహ్వానించారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలను సన్ న్యూస్ సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. ఇందులో అనిరుధ్ కూడా ఉండడంతో ఈ చిత్రాలు నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

నవంబరు 21న రిసెప్షన్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్టోబరు 16న ఈ వివాహ రిసెప్షన్ వివరాలను వెల్లడించారు. చెన్నైలో నవంబరు 21న వేడుక జరగనున్నట్లు తెలిపారు. కావ్య తల్లిదండ్రులు కళానిధి మారన్, కావేరి మారన్ హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందించారు.

గ్రీస్‌లో పెళ్లి?

అనిరుధ్, కావ్య నవంబరు 11న గ్రీస్‌లో వివాహం చేసుకోనున్నట్లు కొన్ని మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే ఈ పెళ్లి తేదీ, వేడుకల వివరాలను అనిరుధ్, కావ్య అధికారికంగా ప్రకటించలేదు.అనిరుధ్ ప్రముఖ సంగీత దర్శకుడిగా గుర్తింపు పొందారు. 'లియో', 'ఇండియన్ 2', 'కూలీ', జైలర్ వంటి హిట్ చిత్రాలకు సంగీతం అందించాడు. కావ్య మారన్ సన్ టీవీ నెట్‌వర్క్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తోంది. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతోనూ ఆమెకు అనుబంధం ఉంది.

వెంకీ 'ఆదర్శ కుటుంబం' రిలీజ్ డేట్‌పై సస్పెన్స్ వీడింది.. కానీ ఓ ట్విస్ట్!

అక్టోబర్ 30నే సినిమా విడుదల అని నిర్మాత స్పష్టీకరణ

వరుస వాయిదాలతో మళ్లీ డేట్ చెప్పడానికి భయమన్న నాగవంశీ

ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో వెంకటేశ్ చేతుల మీదుగా అధికారిక ప్రకటన

ఈ నెల 21 లేదా 22న జరగనున్న భారీ ఈవెంట్ ఉంటుందని వెల్లడి

టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో వస్తున్న 'ఆదర్శ కుటుంబం' సినిమా విడుదలపై నెలకొన్న గందరగోళానికి ఎట్టకేలకు తెరపడింది. వరుస వాయిదాలతో సతమతమవుతున్న ఈ సినిమా విడుదల తేదీపై నిర్మాత సూర్యదేవర నాగవంశీ పూర్తి స్పష్టతనిచ్చారు. అయితే, ఈసారి తనదైన శైలిలో చమత్కార వ్యాఖ్యలు జోడించి, ప్రకటన బాధ్యతను హీరో వెంకటేశ్‌కే అప్పగిస్తున్నట్లు తెలిపారు.'జైలర్ 2' ప్రెస్ మీట్ సందర్భంగా 'ఆదర్శ కుటుంబం' విడుదల గురించి నాగవంశీ మాట్లాడారు. ముందుగా అనుకున్నట్లే సినిమా అక్టోబర్ 30న థియేటర్లలోకి వస్తుందని పరోక్షంగా ధ్రువీకరించారు. అయితే, వరుస వాయిదాల నేపథ్యంలో తనపై తానే సెటైర్లు వేసుకున్నారు. "గతంలో సినిమా వాయిదా వేసినప్పుడు, అక్టోబర్ 30న వస్తున్నారా అని మీడియా మిత్రులు అడిగారు. మీరు ఊహించిన తేదీకే సినిమా రావడం ఖాయం. కానీ, ఈసారి ఆ తేదీని నేను అధికారికంగా ప్రకటించను. ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేయడంతో, ఇప్పుడు మళ్లీ నేనే చెబితే జనాలు నమ్మరు, పైగా తంతారేమో" అంటూ ఆయన సరదాగా వ్యాఖ్యానించడంతో ప్రెస్‌మీట్‌లో నవ్వులు పూశాయి. ఈసారి ఎలాంటి గందరగోళానికి తావివ్వకుండా, పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు నాగవంశీ వివరించారు. "ప్రస్తుతం వెంకటేశ్ గారు ఊటీలో షూటింగ్‌తో బిజీగా ఉన్నారు.